తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శనివారం 09-03-2024 | పేజీల్-12

## అనుమానాస్పద లావాదేవీలపై
# కన్నేయండి
### బ్యాంకర్లకు కమిషనర్ సూచన

హైదరాబాద్,మార్చి8: అనుమానాస్పద బ్యాంకు లావాదేవీలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రోస్ బ్యాంకర్లకు సూచించారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో విడుదలయ్యే అవకాశమున్న నేపథ్యంలో సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం జీహెచ్ఎంసీ ప్రధాన

మిగతా 2లో..

# బీజేపీ అనేది పెద్ద కుటుంబం..
## కుటుంబంలో చిన్నచిన్న సమస్యలు సహజం
### కరీంనగర్ కు12 వేల కోట్ల ప్రాజెక్టులు తీసుకొచ్చా
### బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్



హైదరాబాద్,మార్చి8: బీజేపీ అనేది పెద్ద కుటుంబం.. కుటుంబం అన్నప్పుడు చిన్న చిన్న సమస్యలు ఉంటాయని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ పేర్కొన్నారు. తనకు కల్మషం ఉండదని, ఎవరి మీద కోపం ఉండదని.. ఎవరితో తనకు అభిప్రాయ భేదాలు లేవని ఆయన తెలిపారు. పార్టీలో ఉంటూ పార్టీ కోసం పని చేయక పోతే కన్నా తల్లికి ద్రోహం చేసినట్టేనన్నారు. తన వల్లనే పార్టీ ఉందని ఎప్పుడు చెప్పుకోలేదన్న ఆయన.. బండి సంజయ్ ఉన్న లేకున్నా పార్టీ ఉంటుందన్నారు. మా నాయకుల మీద కామెంట్ చేసే అంత సంస్కార హీనున్ని కాదన్నారు. పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు టికెట్ ఇవ్వాలన్నారు. తాను కూడా అవమానాలకు గురయ్యానని.. కార్యకర్తలకి అన్యాయం జరిగితే ప్రశ్నించే వ్యక్తిని అంటూ ఆయన తెలిపారు. చాలా మంది పోటీ చేసిన వారు పార్టీనీ వదిలి వెళ్ళిపోయారు .. దీంతో కార్యకర్తలు ఇబ్బంది పడుతున్నారన్నారు.బీజేపీ కార్యకర్తల మీద కేసులు పెట్టించిన వారిని, కార్యకర్తలను రాచి రంపాన పెట్టిన వారినీ పార్టీలో చేర్చుకోవడాన్ని వ్యతిరేకిస్తానని, అడ్డుకుంటానని బండి సంజయ్ తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్‌కు12 వేల కోట్ల ప్రాజెక్ట్‌లు తీసుకొచ్చానని వెల్లడించారు. వినోద్ కుమార్‌ను ఆయన పార్టీ

మిగతా 2లో..

## పార్టీ మారుతారంటూ
# పుకార్లు
### కేసీఆర్‌ను కలిసి చర్చించిన మల్లారెడ్డి



హైదరాబాద్,మార్చి8: తాను పార్టీ మారుతున్నాని వస్తున్న వార్తల్లో నిజం లేదని మాజీ మంత్రి మల్లారెడ్డి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి స్పష్టం చేశారు. సిఎం సలహాదారును కలవడంతో పుకార్లు పుట్టించారని అన్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో మల్లారెడ్డి భేటీ అయ్యారు. వీరి భేటీలో కీలక అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. పార్టీ మార్పు అంశం, మల్కాజిగిరి టికెట్ కేటాయింపు, రాజశేఖర్ రెడ్డి కాలేజీ భవనాల కూల్చివేత సహా పలు అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. వాస్తవానికి గత కొద్ది రోజులుగా మల్లారెడ్డి పార్టీ మారుతారని, కాంగ్రెస్‌లోకి వెళ్తారని జోరుగా ప్రచారం జరుగుతోంది. దీంతో బీఆర్ఎస్ అధిష్టానం

మిగతా 2లో..

## శ్రీరాంసాగర్‌లో
## ముగ్గురు మునక

నిజామాబాద్,మార్చి8: జిల్లాలో పండగపూట విషాదం చోటుచేసుకుంది. శ్రీరాంసాగర్ జలాశయంలో ముగ్గురు గల్లంతయ్యారు. ఈ విషాదకర ఘటన మెండోర మండలం ముప్కాల్ ఎస్సారెస్పీ లక్ష్మీకాలువ హెడ్ రెగ్యులేటర్ వద్ద శుక్రవారం జరిగింది. యువకుల కోసం స్థానికులు, అధికారులు గాలిస్తున్నారు. గల్లంతైన యువకులు జక్రాన్ పల్లి మండలం గున్యాతండా చెందిన సాయినాథ్, లోకేష్, మున్నాగా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆందోళన చెందున్నారు.

## బిజెపి ముఖ్యనేతలతో
# మాధవీలత భేటీ
### హైదరాబాద్‌లో సహకరించాలని వినతి

హైదరాబాద్,మార్చి8: హైదరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి మాధవీలత సైదాబాద్‌లో పార్టీ ముఖ్యనేతలను కలిశారు. అండగా నిలిచి పార్టీ విజయానికి సహకరించాలని ఆమె కోరారు. భాగ్యనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్‌రెడ్డి, నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్‌చందర్జీలను నివాసాలకు వెళ్లి కలిశారు. డివిజన్ ముఖ్య నేతలను పిలిపించి మాట్లాడారు. ఈ సందర్భంగా మాధవీలతను సత్కరించారు. చాదర్‌ఘాట్: హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి మాధవిలతను కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మిరెడ్డి, బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డితో కూడిన బృందం శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మోదీ గ్యారెంటీ పథకాలతో ప్రజల్లోకి ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించి మాధవిలత విజయం కోసం తమ వంతు కృషి చేస్తానని వెల్లడించారు.కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కొప్పుల దినేష్,నాయకులు తుమ్మలపల్లి రమే?షరెడ్డి, బొక్క మధుసూదన్‌రెడ్డి, మందడి సందీ?పరెడ్డి పాల్గొన్నారు.



## అనుమానాస్పద లావాదేవీలపై
# కన్నేయండి

మొదటిపేజీ తరువాయి..

కార్యాలయంలో బ్యాంకు అధికారులు, నగదు రవాణా ఏజెన్సీల ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ.. పారదర్శక, ప్రలోభరహిత ఎన్నికల నిర్వహణకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు. నగదు రవాణా సమయంలో సరైన పత్రాలు లేని ఏజెన్సీలు, బ్యాంకు కో ఆర్డినేటర్ల వాహనాలను సీజ్ చేస్తారన్నారు. ఒకే రోజు ఏ ఖాతాదారుడైనా రూ.లక్ష డిపాజిట్ చేసినా, విత్ డ్రా చేసినా, రూ.10 లక్షల నగదు బదిలీ చేసినా.. ఆ వివరాలను అందించాలని సూచించారు. రూ.10 లక్షలకు పైబడిన లావాదేవీల వివరాలు ఆదాయపు పన్ను శాఖ అధికారులకు ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు.

## పార్టీ మారుతారంటూ
# పుకార్లు

మొదటిపేజీ తరువాయి..

అలర్ట్ అయ్యింది. పార్టీ అధినేత కేసీఆర్.. మల్లారెడ్డికి కబురు పంపారు. దీంతో నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి మల్లారెడ్డి, ఆయన తనయుడు భద్రారెడ్డి వచ్చారు. కేసీఆర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పార్టీ మారడంపై ప్రధానంగా చర్చించారట. గురువారం నాడు ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డితో మల్లారెడ్డి భేటీ అవడంపై చర్చించారు. అలాగే మర్రి రాజశేఖర్ రెడ్డి కాలేజీ భవనాల కూల్చివేతపైనా కేసీఆర్ ఆరా తీశారు. కాగా, తాను పార్టీ మారబోనని కేసీఆర్‌తో తేల్చి చెప్పారు మల్లారెడ్డి. ఎట్టి పరిస్థితుల్లోనూ బీఆర్ఎస్ పార్టీని వీడే ప్రసక్తే లేదని, మీవెంటే నడుస్తానని కేసీఆర్ కు మల్లారెడ్డి స్పష్టం చేశారట. అలాగే తమ కుటుంబానికి మల్కాజిగిరి ఎంపీ సీటు వద్దని చెప్పారట. ఈ సీటును మెరెవరికైనా ఇవ్వాలని కేసీఆర్‌కు సూచించారట మల్లారెడ్డి. అయితే, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా మల్లారెడ్డి కుమారుడు బరిలోకి దిగుతారని జోరుగా ప్రచారం జరిగింది.

# బీజేపీ అనేది పెద్ద కుటుంబం..

మొదటిపేజీ తరువాయి..

కార్యకర్తలే గుర్తు పట్టరన్నారు. గత ఎంపీ కరీంనగర్‌కు చేసిందేమీ లేదని, అయన చేసి ఉంటే లక్ష ఓట్లతో నన్ను ఎలా గెలిపించారన్నారు.
బీఆర్ఎస్ అభ్యర్థి పోటీ చేయాలా వద్దా అనే ఆలోచనలో ఉన్నారన్నారు. అసెంబ్లీలో కాంగ్రెస్ కు ఓటు వేసి తప్పు చేశామని ప్రజలు భావిస్తున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వ్యక్తం అవుతోందని ఆయన అన్నారు. ఎన్నికల కోడ్ వచ్చిందని తాము హామీల్ని అమలు చేయలేక పోతున్నామని కాంగ్రెస్ తప్పించుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. 6 గ్యారంటీలు అమలు చేస్తేనే ఆ పార్టీకి ప్రజలు ఓటు వేస్తారన్నారు. పార్లమెంట్ ఎన్నికలు తన పాలనకు రెఫరెండం అని రేవంత్ అనడం స్వాగతిస్తున్నానన్నారు.

## శివుని ఆశీస్సులతో ప్రజలందరు సుభిక్షంగా ఉండాలి

### రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

హుస్నాబాద్, మార్చ్ 08 ( ప్రజా జ్యోతి ) :
పరమశివుని ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆకాంక్షించారు. గురువారం రోజునమహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామంలోని శ్రీ స్వయంభూ రాజరాజేశ్వర స్వామి వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగాఆలయ పూజారులు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పూర్ణకుంభంతో వేద వాయిద్యాల తో స్వాగతం పలికారు. పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూహుస్నాబాద్ నియోజకవర్గంలో







దాదాపు 70 శివాలయాలు ఉన్నాయని వాటి అభివృద్ధికి కృషి చేస్తాని తెలిపారు. పొట్లపల్లి శ్రీ స్వయంభు రాజరాజేశ్వర స్వామిని ప్రతి సంవత్సరం సందర్శించుకోవడం నా అదృష్టమని అన్నారు. అంతకుముందు అక్కన్నపేట మండలం కేశవాపూర్ గ్రామంలోని శివాలయం , హుస్నాబాద్ పట్టణంలోని సిద్దేశ్వర ఆలయం,మరకత లింగేశ్వర ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. రాబోయే కాలంలో మంచి వర్షాలు రైతులు సుఖసంతోషాలతో పాడిపంటలతో అభివృద్ధి చెందాలని ఈ ప్రాంతంలో ఉన్నటువంటి వారికి ఎలాంటి ఇబ్బందులు ఉండకుండా కష్ట సుఖాల్లో ఇబ్బందులు లేకుండా ఇక్కడి శాసనసభ్యుడిగా రాష్ట్ర మంత్రిగా నాకు బలాన్ని ఇవ్వాలని పొట్లపల్లి రాజరాజేశ్వర స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. చాలా సంవత్సరాల నుండి పొట్లపల్లి రాజరాజేశ్వర స్వామి దేవాలయం తో పాటు హుస్నాబాద్ లోని అనేక శివాలయాలు దర్శించుకుంటున్నానని ఈరోజు కూడా దాదాపు 15 శివాలయాలు దర్శించుకున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే విధంగా మా ప్రభుత్వానికి బలాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## ఉచిత ఆర్టీసీ ప్రయాణం తో మహిళల్లో ఆనందం

### రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

హుస్నాబాద్, మార్చ్ 08 ( ప్రజా జ్యోతి ) :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం తో మహిళల్లో ఆనందం కలుగుతుందని మహాలక్ష్మి లతో ఆర్టీసీ బస్టాండ్ లన్నీ కళకళలాడుతున్నాయని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. గురువారం రోజున మంది మహిళలు ఉచితంగా టిఎస్ఆర్టిసి బస్సులలో ప్రయాణించినట్లు తెలిపారు.
మహిళలు టీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించినందుకు నెలకు 350 కోట్ల రూపాయలు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లిస్తుందని అన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం కొత్త బస్సులను పెంచి, కొత్త బస్టాండ్లను




హుస్నాబాద్ పట్టణంలోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో రెండు కోట్ల రూపాయల అంచనా నిధులతో ఆధునికరణ పనులకు మున్సిపల్ ఛైర్పర్సన్ ఆకుల రజిత వెంకన్న, అర్ టిసి ఈడి,వినోద్ కుమార్,అర్ ఏం సుచరిత,టి ఎస్ అర్ టి సి భూపతి రెడ్డి, డి ఏం వెంకటేశ్వర్లు కలిసి శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా మంత్రివర్యులు పొన్నం మాట్లాడుతూ హుస్నాబాద్ ఆర్టీసీ బస్టాండ్ నుంచి రోజు 25,000 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారని ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా రెండు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో బస్టాండ్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. టిఎస్ ఆర్టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం స్కీం ప్రారంభించిన నాటి నుండి ఆర్టీసీ బస్టాండ్ లు మహాలక్ష్మిలతో కలకళలాడుతున్నాయి. మహిళలకు ఉచిత ప్రయాణం పథకం ప్రారంభమైన నాటినుండి నేటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 26 కోట్ల నిర్మించుకుంటూ కొత్తగా రిక్రూట్మెంట్ కూడా చేయబోతున్నాము. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా ఎన్నికై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పదవి పొంది ఆర్టీసీని పునర్జీవనం చేసి కొత్తగా రూపాయి కూడా లాస్ లేకుండా ముందుకు తీసుకెళు తున్నాంఅని అన్నారు. గతంలో ఆర్టీసీ బస్సులలో 40 నుంచి 50 మరియు 60 శాతం ఆక్యుపెన్సి రేటు ఉంటే ప్రస్తుతం 100కు 100% ఆక్యుపెన్సి రేటు పెంచుకున్నాము. 50వేల మంది ఆర్టీసీ కుటుంబ సభ్యుల సంక్షేమం ధ్యేయంగా కృషి జరుగుతుంది. రాష్ట్ర ముఖ్యమంత్రితో చెప్పి ఆర్టిసి వారి దీర్ఘకాళిక సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తా. ఎలక్షన్ కోడ్ వచ్చేలోపే గతంలో ప్రకటించిన బాండ్స్ పేమెంట్స్ ఇష్యూ చేస్తాము. చీఫ్ సెక్రటరీ, ఆర్టీసీ ఎండితో కలిసి చర్చించి ఇతర సమస్యల పరిష్కారానికి జీఓ రూపంలో తీసుకొస్తాం. హుస్నాబాద్ ఆర్టీసీ డిపోకు ఆదాయం పెరిగేలా బస్సుల రుట్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## డ్యామ్ సేఫ్టీ అధికారుల సూచన మేరకు నిర్ణయం

### కాళేశ్వరంపై నిపుణుల సలహాలే ముఖ్యమన్న శ్రీధర్ బాబు

హైదరాబాద్,మార్చి8: డ్యామ్ సేఫ్టీ అధికారులు, నిపుణుల సూచన మేరకే కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజ్‌ల విషయంల నిర్ణయం తీసుకుంటామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. వారిచ్చే నివేదిక పరిశీలించి ముందుకు వెళతామని అన్నారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని బిక్షేశ్వర స్వామి దేవాలయంలో ఆయన మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎక్కడ సాగునీటికి ఇబ్బందులు లేకుండా.. తాగునీటికి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అంతకు ముందు అర్చకులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాళేశ్వరం విషయంలో అవినీతిని పక్కన పెట్టి బిఆర్ఎస్ నేతలు గొప్పలు చెబుతున్నారని అన్నారు. అసలు విషయాలను మాట్లాడడం లేదన్నారు. నీళ్లు నింపాలంటే డ్యామ్ సేఫ్టీ అన్న విషయాన్ని గుర్తించడం లేదన్నారు.

## ప్రాజెక్టులపై బిఆర్ఎస్ నేతల అవాస్తవాలు

**బండి సంజయ్ ఓడిపోయినా సవాళ్లేనా**
**మంత్రి పొన్నం ప్రభాకర్ ఎద్దేవా**

హుస్నాబాద్,మార్చి8: ప్రాజెక్టులపై వాస్తవాలు చెప్పేందుకు తాము ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్ నాయకులు మాత్రం డిజిటల్ హంగులు ఏర్పాటు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రచారం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర, ముత్తారం గ్రామంలోని కైలాస కళ్యాణి క్షేత్రం, త్రికూటేశ్వరాలయాలను ఆయన సందర్శించారు. అక్కడ శివాలయంలో ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వం నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్టులో నేడు నీళ్లు లేకుండా పోయాయన్నారు. రాష్ట్రంలో ఒక యాత్ర నిర్వహిస్తున్న నాయకుడు మమ్మల్ని నాస్తికులుగా పోలుస్తున్నాడని, దేవుని పేరుతో రాజకీయం చేసేది ఎవరో ప్రజలకు తెలుసన్నారు. ఎంపీగా ఉండి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఓడిపోయావని, రాజకీయ సన్యాసం తీసుకోవాల్సింది ఆయనేనని పరోక్షంగా బండి సంజయ్‌ను విమర్శించారు. త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల ప్రోగ్రాం ప్రారంభిస్తామన్నారు. అనంతరం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో రూ. 2కోట్లతో ఆర్టీసీ బస్టాండ్ ఆధునికీకరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఇప్పటివరకు 26 కోట్ల మంది మహిళలు బస్సుల్లో ప్రయాణించారని తెలిపారు. ఫ్రీ జర్నీ కోసం నెలకు రూ. 350 కోట్లను ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. సీఎంతో చెప్పి కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కరిస్తామన్నారు. ఎలక్షన్ కోడ్ వచ్చేలోపే గతంలో ప్రకటించిన బాండ్స్ పేమెంట్స్ ఇష్యూ చేస్తామన్నారు.

## ఉద్యోగులుకు జీతాలు ఇవ్వాలని కోరా

**వద్దని కోరినట్లు దుష్ప్రచారం తగదు**
**సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ట్వీట్**

హైదరాబాద్,మార్చి8: ఉద్యోగులకు జీతాలు ఇవ్వడాన్ని తాను వ్యతిరేకిస్తున్నట్లు కొందరు దుష్ప్రచారం చేస్తుండటం బాధాకరం అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను అని ఆయన ట్వీట్ చేశారు. తన ప్రసంగాన్ని తప్పు అర్థం వచ్చేలా ప్రచురించిన ఆ మీడియా సంస్థకు రిజాయిండర్ పంపించి, వార్తను సరిచేయించడం జరిగింది. అయినా కొందరు కావాలని ఉద్యోగులను రెచ్చగొట్టి రాజకీయంగా లబ్దిపొందే ప్రయత్నం చేస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు.ప్రభుత్వ, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తామనే ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పదే పదే నిలదీస్తూ వస్తున్నాను. అసెంబ్లీ సాక్షిగా ఉద్యోగుల పక్షాన గొంతెత్తాను. ఎల్లపుడూ ఉద్యోగుల హక్కులకోసం అండగా నిలిచే నా పై కొందరు కావాలని చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రభుత్వ ఉద్యోగులు అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాను అని హరీశ్‌రావు తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఈ సందర్భంగా తాను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఉద్యోగులకు సంబంధించి నాలుగు కరువు భత్యాలు విడుదల చేయాలి. ప్రభుత్వ ఉద్యోగులకు ఎంప÷-లాయ్ హెల్త్ స్కీమ్ అమలు చేయాలి. పీఆర్‌సీ గడువు ముగుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణం స్పందించాలి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## నీలోఫర్‌లో ఆధునీకరించిన ఐసియూ

రోటరీ సంస్థను అభినందించిన మంత్రి సీతక్క

హైదరాబాద్,మార్చి8: ప్రాణదానం చేసే దేవాలయం లాంటి నిలోఫర్ ఆస్పత్రికి సహకారం అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయం అని మంత్రి సీతక్క అన్నారు. నిలోఫర్‌లో నవజాత శిశువుల చికిత్స కోసం ఆధునికీకరించిన ఐసీయూను సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రూ. 50 లక్షలు వెచ్చించి ఐసీయూ ఆధునికీకరణకు సహకరించిన రోటరీక్లబ్‌ను అభినందించారు. కరోనా కాలంలో రోటరీక్లబ్ సేవలను తమ ఏజెన్సీ ప్రాంతప్రజల అవసరాల కోసం ఉపయోగించుకున్నామని గుర్తు చేశారు. ప్రభుత్వం తరఫున ఎలాంటి సహకారం కావాలన్నా అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి, వైద్యులు వాణి, జ్యోతి రోటరీక్లబ్ మావెరిక్స్ అధ్యక్షురాలు వనశ్రీ, కార్యదర్శి దేశిని లక్ష్మీనారాయణ, రోటరీ గ్లోబల్ విజార్డ్ శ్రీవర్దన్, ప్రతినిధులు పాల్గొన్నారు.

### మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన

# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

హైదరాబాద్(ప్రజాజ్యోతి): స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్థానిక ప్రధాన కార్యాలయం, హైదరాబాద్ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వైవిధ్యాన్ని స్వీకరించండి' మరియు 'ఇన్‌స్పైర్ ఇన్‌క్లూజన్' అనే థీమ్‌తో ఈ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళా సాధకులను బ్యాంక్ ఆహ్వానించి సత్కరించింది. డాక్టర్ సుంచు గ్లోరీ స్వరూప, డైరెక్టర్ జనరల్, NI-MSME, హైదరాబాద్; Sqn Ldr పరుల్ భరద్వాజ్, పైలట్ మరియు ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్, ఎయిర్ ఫోర్స్ అకాడమీ, దుండిగల్; డాక్టర్ సుధా సిన్హా, MD, క్లినికల్ డైరెక్టర్ మరియు HOD, మెడికల్ ఆంకాలజీ కేర్ హాస్పిటల్స్, హైదరాబాద్; డా. పొట్టబత్తిని పద్మావతి (పద్మప్రియ), కళాకారిణి, సామాజిక సేవకురాలు, జాతీయ అవార్డు గ్రహీత మరియు తెలంగాణ SBI లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి రష్మీ సిన్హా విశిష్ట అతిథులుగా విచ్చేశారు. SBI స్థానిక ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లోని కేర్ హాస్పిటల్స్‌తో కలిసి మహిళా సిబ్బంది, భార్యాభర్తలు మరియు పదవీ విరమణ చేసిన







మహిళా సిబ్బంది మరియు హౌస్‌కీపింగ్ సిబ్బంది కోసం ఉచిత మెగా హెల్త్ క్యాంపును నిర్వహించింది. వేడుకల్లో భాగంగా, ముంగనూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పద్మావతి వికలాంగుల సంస్థకు మారుతీ EECO వ్యాన్ & వీల్‌చైర్‌ను విరాళంగా అందించిన CSR కార్యకలాపం జరిగింది. SBI మారుతీ EECO వ్యాన్‌ని CGM, SBI యొక్క టాప్ ఎగ్జిక్యూటివ్‌లు మరియు ఇతర విశిష్ట అతిథులు ఫ్లాగ్‌ఆఫ్ చేయడం ద్వారా SBI మారుతీ EECO వాన్‌ను ఫ్లాగ్ ఆఫ్ చేయడం ద్వారా ఫ్లాగ్ ఆఫ్ చేయడాన్ని గుర్తించిన వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీ రాజేష్ కుమార్, శ్రీ డాక్టర్ P పద్మావతికి కీని అందజేశారు. పద్మావతి వికలాంగుల కోసం 1999 సంవత్సరంలో డాక్టర్ పొట్టబత్తిని పద్మావతి, కళాకారిణి, సామాజిక కార్యకర్త మరియు మూడు సార్లు జాతీయ అవార్డు గ్రహీత ద్వారా స్థాపించబడింది, ఆమె స్వయంగా 90% దివ్యాంగులు (వికలాంగులు) మహిళలు మరియు వ్యక్తుల సాధికారత కోసం ఒక మిషన్‌ను చేపట్టారు. వైకల్యాలతో (దివ్యాంగజన్). ఆమె సింగింగ్, యాక్టింగ్, డ్యాన్స్, టైలరింగ్, క్యాండిల్ మేకింగ్ & కంప్యూటర్ ట్రైనింగ్‌లో శిక్షణ ఇస్తుంది. ఆమె వివిధ కేంద్రాలను సందర్శిస్తుంది మరియు వారిని స్వావలంబన మరియు స్వయం సమృద్ధిగా చేయడానికి అవగాహన & శిక్షణా కార్యక్రమాన్ని అందిస్తుంది. ఎస్‌బిఐ అందిస్తున్న ఈ వాహనం తన ఇన్‌స్టిట్యూట్‌కు ఎంతో తోడ్పాటునందిస్తుందని ఆమె అన్నారు.ఈ సందర్భంగా ఎస్‌బిఐ లేడీస్‌క్లబ్ తెలంగాణ అధ్యక్షురాలు శ్రీమతి రష్మీ సిన్హా మాట్లాడుతూ లింగ వివక్షను అధిగమించి మన చుట్టూ ఉన్న మహిళలకు అండగా నిలవాలని కోరారు. అప్పుడు మాత్రమే ప్రతి స్త్రీ తన నిజమైన సామర్థ్యాన్ని గ్రహించగలదు. ఆమె రాష్ట్రకవి మైథిలీ శరణ్ గుప్త్ యొక్క చాలా సంబంధిత ద్విపదను కూడా ఉటంకించింది. ఈ సందర్భంగా శ్రీమతి. సిన్హా స్థానిక ప్రధాన కార్యాలయంలో హౌస్‌కీపింగ్ మహిళా సిబ్బందికి గుడ్‌విల్‌గా చీరలను పంపిణీ చేశారు.

శ్రీ రాజేష్ కుమార్, CGM మాట్లాడుతూ "ఇన్‌స్పైర్ ఇన్‌క్లూజన్" థీమ్‌ను నొక్కి చెబుతుందిమహిళల చేరికను అర్థం చేసుకోవడం మరియు విలువకట్టడం యొక్క ప్రాముఖ్యత. మనం ఇతరులను ప్రేరేపించినప్పుడుమహిళల సహకారాన్ని గుర్తించి, అభినందిస్తున్నాము, మేము మెరుగైన ప్రపంచాన్ని సృష్టిస్తాము. అదనంగా, మహిళలు తమను తాము చేర్చుకోవడానికి ప్రేరణ పొందినప్పుడు, అది స్వంతం, ఔచిత్యం మరియు సాధికారత యొక్క భావాన్ని పెంపొందిస్తుంది. మహిళల కోసం మరింత సమగ్ర ప్రపంచం కోసం సమిష్టిగా పని చేద్దాం, వారి విజయాలను జరుపుకుందాం మరియు అన్ని రంగాలలో సమానత్వం కోసం వాదిద్దాం. ఇంకా, శ్రీ రాజేష్ కుమార్ మాట్లాడుతూ, విభిన్న అనుభవాలను కలిగి ఉన్న విభిన్న నేపథ్యాల నుండి వచ్చిన జట్టు సభ్యుల నుండి ఇన్‌పుట్‌లను కోరడం ద్వారా మనమందరం వైవిధ్యాన్ని స్వీకరించాలని అన్నారు. ఇది సహకారం, సమూహంలో ప్రశ్నలు అడిగే సామర్థ్యం మరియు నిర్మాణాత్మక వాదనలను సులభతరం చేస్తుంది. కలుపుకోవడం అనేది విద్య మరియు అవకాశాలకు సమాన ప్రాప్తిని అందించడమే కాదు; ఇది మహిళలు రాణించగల సహాయక మరియు సమగ్ర వాతావరణాన్ని సృష్టించడం. ఇది మహిళలు ఎదుర్కొనే ప్రత్యేక సవాళ్లను గుర్తించడం మరియు పరిష్కరించడం మరియు వాటిని అధిగమించడానికి వ్యూహాలను అమలు చేయడం. అలా చేయడం ద్వారా, మేము మహిళలను శక్తివంతం చేయవచ్చు మరియు జీవితంలోని అన్ని అంశాలలో వారిని ప్రోత్సహించవచ్చు. శ్రీ రాజేష్ కుమార్ ఐన్‌స్టీన్‌ని ఉటంకిస్తూ, "ఒక స్త్రీ జనసమూహాన్ని అనుసరిస్తే, ఆమె గుంపులోనే ఉంటుంది. ఒక స్త్రీ జనాన్ని అనుసరించకపోతే మరియు ఆమె తన స్వంత మార్గాన్ని రూపొందించుకుంటే, ఆమె ప్రేక్షకుల కంటే ముందుంది" అని అన్నారు. తమదైన మార్గాన్ని ఎంచుకుని, ఔత్సాహికులకు మార్గదర్శనం చేసేందుకు వేదికపై ఉన్న విజయవంతమైన మహిళలు చేసిన కృషిని ఆయన పూర్తి చేశారు. శ్రీ రాజేష్ కుమార్ మాట్లాడుతూ SBI సురక్షితమైన పని ప్రదేశం మరియు మహిళా శ్రామిక శక్తికి సమాన అవకాశాలను నిర్ధారించడానికి చాలా బలమైన వ్యవస్థను కలిగి ఉంది. వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళా సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు.శ్రీమతి మంజు శర్మ, జనరల్ మేనేజర్ NW-1, విశిష్ట అతిథుల వినయం మరియు సరళతను ప్రశంసించారు మరియు ఈ లక్షణాలు గొప్ప విజయాన్ని సాధించడానికి అవసరమైన పదార్థాలు అని అన్నారు. ప్రతి మహిళ ఆత్మవిశ్వాసంతో ఉండాలని, ఆమె సాధించిన విజయాలను చూసి గర్వపడాలని ఆమె ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా శ్రీమతి. నారీ శక్తి వైభవంగా ఆమె రాసిన పద్యాలను శర్మ చదివి వినిపించారు.శ్రీ దేబాశిష్ మిత్ర, జనరల్ మేనేజర్ NW-2, బ్యాంకర్ దృక్కోణంలో, మహిళలు ఎల్లప్పుడూ మెరుగైన ఆర్థిక క్రమశిక్షణను ప్రదర్శిస్తారని మరియు ఆర్థిక నిర్వహణలో మంచివారని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించడంలో మరియు సహాయం చేయడంలో ఈ అంశాన్ని మనం చూశాము. మహిళలకు సాధికారత, అవకాశాలను కల్పించడం మరియు ఎంపిక చేసుకునే స్వేచ్ఛను కల్పించడంలో మన సమాజం చాలా ముందుకు వచ్చిందని ఆయన అన్నారు.శ్రీ జితేంద్ర శర్మ, DGM & CDO SBI యొక్క విలువ వ్యవస్థలో వైవిధ్యం మరియు చేరిక లోతుగా పాతుకుపోయిందని నొక్కి చెప్పారు. సమాజంలో సానుకూల మార్పులను తీసుకురావడానికి ఎస్‌బిఐ సామర్థ్యం మరియు నిబద్ధతను ఆయన హైలైట్ చేశారు.

అధికార ప్రసంగం సందర్భంగా గౌరవ అతిథులు తమ విలువైన అభిప్రాయాలను, అనుభవాలను ప్రేక్షకులతో పంచుకున్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్-మైక్రో స్మాల్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సుంచు గ్లోరీ స్వరూప మాట్లాడుతూ ఎంఎస్‌ఎంఈ రంగం మహిళలకు చాలా ఉపాధి అవకాశాలను కల్పిస్తోందని అన్నారు. MSME రంగం GDPలో 30%, ఎగుమతుల్లో దాదాపు 50% మరియు తయారీ రంగానికి దాదాపు 40% దోహదం చేస్తుంది. MSME రంగంలో మహిళలు పోషిస్తున్న పాత్రల గురించి ఆమె ప్రస్తావించారు మరియు ఆర్థిక సహాయం పొందడంలో మహిళా పారిశ్రామికవేత్తలు ఎదుర్కొంటున్న సవాళ్లను తొలగించడానికి బ్యాంకులు కలిసి రావాలని కోరారు. ఎంఎస్‌ఎంఈలో మహిళా పారిశ్రామికవేత్తల వాటాను మెరుగుపరచాలని, తక్షణమే దాన్ని 25 శాతానికి తీసుకెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళలు ఎప్పుడూ ఆర్థిక క్రమశిక్షణతో ఉంటారని ఆమె ఉద్ఘాటించారు.

Sqn Ldr పరుల్ భరద్వాజ్ తన దృఢ సంకల్పం వల్లే జీవితంలో విజయం సాధించగలిగానని, అదే సమయంలో తన తల్లిదండ్రుల మద్దతు మరియు అవగాహన తన అభిరుచిని కొనసాగించేందుకు స్వేచ్ఛనిచ్చిందని అన్నారు. ప్రజలకు అద్భుతమైన బ్యాంకింగ్ సేవలను అందిస్తూ, తమ ఇంటిని కూడా నిర్వహిస్తున్న మహిళా బ్యాంకర్ల బృందం తనకు సమానంగా ప్రేరణనిస్తుందని ఆమె అన్నారు. ఒకరికొకరు తోడ్పాటు అందించడం మరియు కుటుంబంలో సహాయ హస్తం అందించడం ఒక మహిళ తన కలలను సాకారం చేసుకోవడంలో చాలా దోహదపడుతుందని ఆమె అన్నారు.డాక్టర్ సుధా సిన్హా మాట్లాడుతూ, మహిళ పనిలో మరియు ఇంట్లో ఎక్కువ పని చేసినప్పటికీ, ఎక్కడో ఒకచోట తనకు తక్కువ ప్రాముఖ్యతనిస్తుంది మరియు తన స్వంత సహకారాన్ని బలహీనపరుస్తుంది. ఆమె మహిళలకు సలహా ఇచ్చింది అసంపూర్ణంగా ఉండటం సరైంది కాని మీకు అవసరమైన గర్వం మరియు ప్రాముఖ్యతను ఇవ్వండి. వికలాంగుల కోసం పద్మావతి ఇన్‌స్టిట్యూట్ వ్యవస్థాపకురాలు డాక్టర్ పొట్టబత్తిని పద్మావతి అన్నారు. ఆమె వైద్య పరిస్థితికి ఎదురైన తీవ్రమైన సవాళ్లలో, ఆమె జాతీయ అవార్డును సాధించగలదు. మూడుసార్లు పూర్తిగా ఆమె సంకల్ప శక్తి మరియు సమాజానికి సేవ చేయాలనే సంకల్పం మీద ఆధారపడింది. ఆమె చెప్పింది మహిళలకు సానుభూతి అవసరం లేదు కానీ ప్రోత్సాహం మరియు మద్దతు అవసరం. ఎస్‌బీఐకి ఆమె కృతజ్ఞతలు తెలిపారు మరింత అవసరమైన వ్యక్తులను చేరుకోవడానికి ఆమె చైతన్యాన్ని పెంచే మద్దతు. అనంతరం ఎస్‌బిఐ హైదరాబాద్ సర్కిల్‌లోని ప్రతిభావంతులచే మహిళా సాంస్కృతిక కార్యక్రమం జరిగింది. ఇది అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు రంగులు అద్దింది. సీనియర్ మేనేజ్‌మెంట్ మరియు అన్నీకోటిలోని ఎస్‌బిఐ స్థానిక ప్రధాన కార్యాలయం మరియు ఇతర కార్యాలయాల మహిళా ఉద్యోగులు హాజరయ్యారు

## నర్సులు సేవలు సరిగా అందించాలి

స్టాఫ్ నర్స్‌లకు మంత్రి టోపీలు ధరింప చేసిన మంత్రి

వరంగల్,మార్చి8: వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో మంత్రి కొండా సురేఖ శుక్రవారం పర్యటించారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఎంజీఎం ఆసుపత్రిలో నూతనంగా ఉద్యోగంలో చేరిన స్టాఫ్ నర్స్‌లకు మంత్రి టోపీలు ధరింపజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. నర్సింగ్ ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేదల ఆసుపత్రికి వచ్చిన పేషంట్లకు అంకిత భావంతో సేవలు అందించాలని అన్నారు. కొంతమందికి వేతనాలు అందక ఇబ్బందులకు గురయ్యారని.. 10 సంవత్సరాల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఉద్యోగులను కూడా పట్టించుకోలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రణాళిక లేకుండా వరంగల్ జైలును కూలగొట్టిందన్నారు. ఆస్పత్రి పేరుతో భవనాలు నిర్మించి.. ఎంజీఎంకు తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. అప్పు తెచ్చి డబ్బు వృధా చేశారని విమర్శించారు. ఎవరైన ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతి, అక్రమాలు త్వరలోనే బయటకు తీస్తామన్నారు. ఎంజీఎం ఆసుపత్రి ని అన్ని రకాలుగా తీర్చిదిద్దుతామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

## ఉమ్మడి జిల్లాలో పోటెత్తిన భక్తులు

వరంగల్,మార్చి8: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లాలోని ఆలయాలకు శివరాత్రి శోభ సంతరించుకుంది. శైవక్షేత్రాల్లో భక్తుల రద్దీ అధికంగా ఉంది. శివరాత్రి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేస్తున్నారు. కొన్ని ఆలయాల్లో ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రదర్శనలకు ఏర్పాట్లు చేశారు. దర్శనాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా సౌకర్యాలు చేశారు. హనుమకొండలోని వేయిస్తంభాలగుడి, కాజీపేట మడికొండలోని మెట్టుగుట్ట, వరంగల్లోని భద్రకాళి ఆలయం, కాశీబుగ్గలోని కాశీ విశ్వేశ్వరాలయం భక్తులతో రద్దీగా మారింది. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామప్పలోని రామలింగేశ్వర క్షేత్రం, మహబూబాబాద్ జిల్లా కురవి వీరభద్రుడి సన్నిధి, భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని త్రివేణి సంగమ తీరం, కాళేశ్వర ముక్తీశ్వర సన్నిధానంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శైవక్షేత్రాలు శివనామస్మరణతో మార-ుమోగుతున్నాయి.

# మహిళ ఉద్యోగులను సన్మానించిన సీఐ





**మోమిన్ పెట్ మార్చి 8 (ప్రజా జ్యోతి)** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మోమిన్ పెట్ సర్కిల్ పరిధి లోని మర్పల్లి నవాబు పేట్ మోమిన్ పెట్ పోలీస్ స్టేషన్ లలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగులను మోనిన్ పెట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు శుక్రవారం నాడు సన్మానించారు.విధి నిర్వహణలో భాగంగా శక్తి సామర్థ్యం మేరకు పోలీస్ డిపార్ట్మెంట్ లో ప్రజలకు సేవలు అందించాలని మరియు విధి నిర్వహణలో భాగంగా ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్న తెలపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐలు అరవింద్, భరత్భూషణ్, శ్రీధర్, మహిళ కానిస్టేబుల్ నాగమణిమాధవి వారితో పాటు మహిళా కానిస్టేబులు పాల్గొన్నారు.


# సిసి రోడ్డు పనులు ప్రారంభించిన మాజీ సర్పంచ్



**తాండూర్ మార్చి 8 ప్రజా జ్యోతి :-** తాండూర్ మండలం సంగెం కలాన్ గ్రామంలో ఎన్ఆర్ఈజిఎస్ నిధులు మంజూరు కావడంతో గ్రామంలో మాజీ సర్పంచ్ మేఘనాథ్ గౌడ్ గ్రామస్తులతో కలిసి సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ప్రస్తుతం ( ఎన్ఆర్ఈజిఎస్) మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ నిధులు రూ 15 లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులు చేపట్టామన్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు ఉన్నారు.

## కుటుంబ సమేతంగా బుగ్గ

# రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎస్పీ కోటిరెడ్డి



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 08( ప్రజా జ్యోతి):** మహా శివరాత్రి పండుగ సందర్భం జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి శుక్రవారం శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని కుటుంబ సమేతంగా సందర్శించి, పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీకాంత్ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లా ప్రజలు,జిల్లా పోలీస్ కుటుంబ సభ్యులు అందరికి మహా శివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలియజేసినారు.

# లారీ ఢీకొట్టడంతో యువకుడు మృతి



**పరిగి, మార్చి 08: (ప్రజా జ్యోతి)** ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొట్టడంతో యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం పరిగి పోలీస్ స్టేషను పరిధిలో జరిగింది. పరిగి మండలం సయ్యద్ పల్లి గ్రామానికి చెందిన పొట్టి గారి సత్తయ్య (36) శుక్రవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో సయ్యద్ పల్లి నుండి తన ద్విచక్ర వాహనం పై తన పని కొరకు చిట్యాల గ్రామానికి బయలుదేరాడు. అభిరామ్ స్టీల్ ఫ్యాక్టరీ దాటిన తరువాత సత్తయ్య ద్విచక్ర వాహనానికి ఎదురుగా స్టీల్ లోడుతో అజాగ్రత్తగా రాంగ్ రూటులో వస్తున్న లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదలంలో సత్తయ్య కు ముఖానికి ఎడమ వైపు, మోకాలికి గాయాలు కాగా ప్రమాద స్థలము లోనే మరణించాడు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యము వల్ల తన కొడుకు పొట్టి గారి సత్తయ్య మృతి చెందాడని అతని తల్లి పొట్టి గారి అనంతమ్మ పరిగి పోలీస్ స్టేషనులో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు పరిగి ఎస్ ఐ సంతోష్ కుమార్ తెలిపారు.

## ప్రాణం తీసిన అతివేగం..

# ద్విచక్రవాహనం పైనుండి పడి వ్యక్తి మృతి..



**పరిగి, మార్చి 08: (ప్రజా జ్యోతి)** పరిగి మండలం ఎన్కెపల్లి గ్రామానికి చెందిన పండ్ల వ్యాపారి యుండి యూసుఫ్ గత నెల ఫిబ్రవరి 27 న మధ్యాహ్నం సమయంలో తన ద్విచక్ర వాహనంపై సయ్యద్ పల్లి గ్రామానికి వెళుతుండగా మార్గ మధ్యంలో రాఘవాపూర్ చౌరస్తా దాటిన తర్వాత యూసుఫ్ తన వాహనం అతివేగంగా నడపడంతో వాహనం అదుపు తప్పి జారి పడడంతో యూసుఫ్ తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స కొరకు పరిగి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించాగా అక్కడ ప్రథమ చికిత్స చేసిన అనంతరం మెరుగైన చికిత్స కొరకు హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. చికిత్సా పొందుతూ యూసుఫ్ ఈ నెల 7న గురువారం మృతి చెందాడు. మృతుని కమారుడు యుండి అజ్మత్ తన తండ్రి అజాగ్రత్తగా వాహనం నడపడంతో తనంతటతానే క్రింద పడి తలకు గాయాలు కావడంతో మృతి చెందాడని, ఇన్ని రోజులు హైదరాబాద్లో తన తండ్రి దగ్గర వుండడంతో ఫిర్యాదు చేయడానికి ఆలస్యం అయినట్లు, శుక్రవారం పరిగి పోలీస్ స్టేషను లో తను ఇచ్చిన ఫిర్యాదు లో పేర్కొన్నాడు.

## బిఆర్ఎస్ పార్టీ ని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన

# బషీరాబాద్ మండల్ ఎంపిటిసిల పోరం అధ్యక్షుడు, వడ్డే శ్రీనివాస్

– మాజీ ఎమ్మెల్యే నారాయణరావు మహారాజ్ ఆధ్వర్యంలో

– కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



**బషీరాబాద్ మార్చి 08 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం బిఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీల పోరం అధ్యక్షుడు వడ్డే శ్రీనివాస్ శుక్రవారం రోజు మాజీ ఎమ్మెల్యే నారాయణరావు మహారాజ్ నివాసం నందు వారి ఆధ్వర్యంలో తాండూర్ ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డి బషీరాబాద్ ఎంపిటిసిల పోరం అధ్యక్షుడు వడ్డే శ్రీనివాస్, మోతిరామ్ ఎల్లప్పకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాసరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, వెంకటేష్ మహారాజ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కలాల్ నరసింహులు గౌడ్, రాము నాయక్, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే నారాయణరావును

# మర్యాదపూర్వకంగా కలిసిన బి ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



**బషీరాబాద్ మార్చి 8 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే నారాయణరావు నివాసం నందు శుక్రవారం రోజు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, మాజీ ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితి ఏ విధంగా ఉందని తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, కలల్ నరసింహులు గౌడ్, రాము నాయక్, పవన్ ఠాకూర్, రాజన్న, నరేష్, సాయిలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ పెళ్లిరోజు

## శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

**బషీరాబాద్ మార్చి 08 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల్ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ పెళ్లిరోజు సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, వారి నివాసానికి వెళ్లి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు, వారికి శాలువా తో సన్మానించడం జరిగింది. మరియు ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు

– మహిళా ఉద్యోగులను సన్మానించిన వికారాబాద్ పట్టణ సిఐ నాగరాజు




**వికారాబాద్ ప్రతినిధి మార్చి08 (ప్రజా జ్యోతి):** అవకాశం కల్పిస్తే మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని వికారాబాద్ పట్టణ సీఐ ఏశమళ్ల నాగరాజు తెలిపారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వికారాబాద్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న మహిళా ఎస్సై అనిత తో పాటు మహిళా పోలీస్ సిబ్బందిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణించగలుగుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## గుర్తుతెలియని వాహనాన్ని ఢీకొని మృతి చెందిన కొండ గొర్రె

**ధారూర్ మార్చి 08 (ప్రజా జ్యోతి)** గుర్తుతెలియని వాహనాన్ని ఢీకొని అడవి కొండ గొర్రె మృతి చెందిన సంఘటన శుక్రవారం నాడు మండల పరిధిలో చోటు చేసుకుంది. ఫారెస్ట్ అధికారి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం అనంతగిరి కొండల నుండి బాచారం గ్రామం వైపు శుక్రవారం ఉదయం సుమారు 9-10 గంటల సమయంలో రోడ్డుపైకి వచ్చిన కొండ గొర్రె అనంతగిరి నుండి బాచారం వరకు రోడ్డుపై పరిగెత్తుకొని వెళ్లగా కొండ గొర్రె గుర్తుతెలియని వాహనాన్ని ఢీకొని అక్కడికక్కడే మృతి చెందిందని ఆయన తెలిపారు.



## పరమేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

– మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి
– కొత్తూరు కాశి విశ్వేశ్వర స్వామి ఆలయంలో అభిషేకం చేసిన మాజీ జెడ్పిటిసి
– షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు



**కొత్తూరు మార్చి 08 (ప్రజా జ్యోతి)** పరమేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి అని మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి, కుమారుని తో కలిసి స్వామి వారి అభిషేకంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో పచ్చని పంటలతో సుఖశాంతులతో జీవించాలని భగవంతుడు కోరుకున్నట్లు మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జండగూడెం వేణుగోపాల్ గౌడ్, మాజీ సర్పంచ్ జండగూడెం సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుప్పర రమేష్,నవీన్ చారి, జగన్ గౌడ్, నరసింహా గౌడ్, పెంటయ్య యాదవ్, ఆంజనేయులు నాయక్, రామకృష్ణ, హాసేన్, తదితరులు పాల్గొన్నారు.

### మహాశివరాత్రి సందర్భంగా గుండాల

### అంబా రామలింగేశ్వర స్వామిని మల్లప్పగుట్ట మల్లికార్జున స్వామి

## దర్శించుకున్న సీనియర్ నాయకుడు శ్రీనివాస్ యాదవ్



**(ప్రజా జ్యోతి మార్చి08/ తలకొండపల్లి)** కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ శివాలయంలో సి.ఎల్ సంగీత శ్రీనివాస్ యాదవ్‌లి దంపతులు మహాశివరాత్రి సందర్భంగా శివాలయంలో స్వామివారి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గుండాల అంబ రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీనివాస్ యాదవ్,ఈ సందర్భంగా వారికి అర్చకులు సన్మానం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. చెన్నారం గ్రామపంచాయతీ లిమల్లప్పగుట్టపై నిర్వహించిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పాల్గొన్న టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఏమిరెడ్డి పాండురంగారెడ్డి, మాజీ సర్పంచులు బాలకృష్ణయ్య ,భాస్కర్ రెడ్డి విజయ రెడ్డి, మాజీ ఎంపిటిసి యాదయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్ రమేష్ నాయక్ ,ఆమనగల్ యూత్ ప్రెసిడెంట్ వడ్డే వెంకటేష్ మల్లేష్ యాదవ్,లక్ష్మణ్ రూపంవెంకటేట్ రెడ్డి,రవి, బంధులాల్ ,రాము అరుణ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## పరమశివుని ఆశీస్సులు అందరిపై ఉండాలి..!

– రామేశ్వరంలో ప్రత్యేక పూజలు
– మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి చరితమ్మ దంపతులు



**నందిగామ, మార్చి 08 (ప్రజాజ్యోతి):** ఆ పరమశివుని ఆశీస్సులు కృపా కటాక్షాలు అందరిపై ఉండాలని షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి చరితమ్మ అన్నారు. మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని శుక్రవారం తెల్లవారుజామున రామేశ్వరంలో శివలింగానికి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి చరితమ్మ దంపతులు అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి పండుగను ప్రజలందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలని కోరారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి చరితమ్మ దంపతులను శాలువా పూలమాలతో సన్మానించి ఆశీర్వచనలు అందజేశారు.

# మానవ సృష్టికి మూలం అమ్మ..!

– అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
– ఏఎన్ఎంలు గడ్డం స్వరూప, రేణుక



**నందిగామ, మార్చి 08 (ప్రజాజ్యోతి):** మహిళా మనులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. మానవ సృష్టికి మూలం అమ్మ అని నందిగామ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న గడ్డం స్వరూప, రేణుకలు మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో స్త్రీ యొక్క పాత్ర రేపటి మానవ మనుగడకు మూలాధారం నేటి సమాజంలో వంటింటికి పరిమితమై ఎన్నో నిర్బంధాల మధ్య నలిగిపోతున్న మహిళా సాధికారిక కోరికపై గొంతెత్తి నినాదించిన మహిళామూర్తులు ఎంతోమంది వారి పోరాట పటిమ నేటి మహిళ సమాజానికి స్ఫూర్తిదాయకం కావాలని అన్నారు.

## దేశపు చెరకు రసం బ్రాండ్‌కు స్వర్ణ, రజత పథకాలు

**హైదరాబాద్, మార్చి 08 (ప్రజా జ్యోతి) :** భారత దేశపు మొదటి స్వచ్ఛమైన చెరకు రసం బ్రాండ్ కు ఇటీవల జరిగిన ప్రతిష్టాత్మక 'రమ్, కచక మాస్టర్స్ పోటీ-2024'లో కమికార 12ఏళ్లు, 8వోలు స్వర్ణ పతకాలు, కమికార 3వో రజత పతకాలను గెలుచుకుందని పిక్కాడిలీ డిస్టెలరీస్ స్థాపకులు సిద్ధార్థ శర్మ శుక్రవారం నగరంలో విడుదల చేసిన విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ద స్పిరిట్స్ బిజినెస్ అధ్యక్షతన లండన్, యుకేలోని స్పిరిట్స్ పరిశ్రమలో జరిగిన కార్యక్రమంలో హౌస్ ఆఫ్ పిక్కాడిలీ డిస్టలెరీస్ నుండి కమికారా పురస్కారాలను గెలుచుకుందాన్నరు. ప్రపంచ వ్యాప్తంగా ఉత్తమమైన రమ్, కచక బ్రాండ్స్ లో గెలుపొందిన ఏకైక భారత దేశపు బ్రాండ్ కామికర మాత్రమే అన్నారు. ఇది ఐడబ్ల్యూఎస్ సీ 2023లో స్వర్ణం గెలుపొందిన భారత దేశపు మొదటి ఏకైక బ్రాండ్ అన్నారు.



## క్రోమాతో భాగస్వామ్యంతో నగరంలో నథింగ్ ఫోన్ విడుదల



**హైదరాబాద్, మార్చి 08 (ప్రజా జ్యోతి) :** లండన్ కు చెందిన వినియోగదారు టెక్ బ్రాండ్, నథింగ్ శుక్రవారం తమ ప్రత్యేకమైన హ్యాష్ ద 100 డ్రాప్స్ ను హైదరాబాద్ లో శరత్ సిటీ కాపిటల్ మాల్ లో విడుదల చేసినట్లు నథింగ్ సంస్థ ప్రతినిధులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్రోమాతో వ్యూహాత్మకమైన భాగస్వామంతో, టాట గ్రూప్ నుండి దేశపు వినియోగదారుల కోసం మొదటి, నమ్మకమైన ఓమ్నీ-ఛానల్ ఎలక్ట్రానిక్స్ రిటైలర్, నథింగ్ స్మార్ట్ ఫోన్ అనుభవాన్ని పునః నిర్వచించనుందని తెలిపారు. నథింగ్ ఫోన్ 2(ఏ) ప్రత్యేకమైన పాప్-అప్ డ్రాప్స్ సీరీస్ ద్వారా క్రోమాతో దేశంలో ఈనెల 6 నుంచి 9 వరకు ఆరంభించనున్నట్లు చెప్పారు.

## పార్లమెంటు స్థాయి బహిరంగ సభను జయప్రదం చేయండి

– టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం

**కూకట్‌పల్లి, మార్చి 08 (ప్రజా జ్యోతి) :** నేడు మేడ్చల్ లో జరగనున్న మల్కాజ్ గిరి పార్లమెంటు స్థాయి బహిరంగ సభ మరియు కండ్లకోయ ఐటీపార్క్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొంటున్నందున కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం పిలుపునిచ్చారు.



## మహిళా దినోత్సవంన ఫెర్నాండెజ్ ఫౌండేషన్ క్యాంపెయిన్

– ఆరు ఎపిసోడ్‌లతో 'ఇన్‌స్పైర్ ఇన్‌క్లూజన్' కార్యక్రమం



**హైదరాబాద్, మార్చి 08 (ప్రజా జ్యోతి) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ నేపథ్యంలో ఫెర్నాండెజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'ఇన్‌స్పైర్ ఇన్‌క్లూజన్' పేరుతో హృదయాన్ని హత్తుకునే వీడియో సిరీస్‌తో వేడుకలను జరుపుకుందని ఫెర్నాండెజ్ ఫౌండేషన్ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎవిటా ఫెర్నాండెజ్ తెలిపారు. ఈ సిరీస్‌లో భాగంగా ఆలోచింపజేసే 6 ఎపిసోడ్‌లతో కలుపుకొనిపోయే మహిళా శక్తిని ప్రదర్శించిందన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'ఇన్‌స్పైర్ ఇన్‌క్లూజన్' అనే వినూత్న ప్రచారం ఫెర్నాండెజ్ ఫౌండేషన్ ప్రామాణిక విలువలను ప్రతిధ్వనిస్తుందన్నారు. ఇది సమాజంలోని అన్ని అంశాలలో సమానత్వం, సాధికారత, సమగ్రతను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉందన్నారు. కరుణ, అవగాహన, అంగీకారం తదితర అంశాలను ప్రతిబింబించే కథలను ప్రదర్శించడం, ఇది కమ్యూనిటీలలో ప్రభావం చూపిస్తుందన్నారు. అంతే కాకుండా అనువైన సమగ్ర వాతావరణాన్ని సృష్టించడానికి, ఇతరులను ప్రేరేపించడంలో కీలకంగా పనిచేస్తుందని తెలిపారు. అడ్డంకులను ఛేదించడం, మూస పద్ధతులను సవాలు చేయడం, ప్రతి స్త్రీ ఆలోచన ప్రతిధ్వనించే-గౌరవించబడే మరింత సమగ్ర సమాజాన్ని నిర్మించడం కొనసాగిస్తామన్నారు.

## మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జోనల్ కమిషనర్‌కు వినతి



**కూకట్ పల్లి, మార్చి 08 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ మున్సిపల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగ, కార్మిక సంగం ఆధ్వర్యంలో మున్సిపల్ ఉద్యోగులు, కార్మికుల సమస్యల మీద కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. అందుకు ఆమె సానుకూలంగా స్పందించి వెంటనే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆమెబ్టెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నీలం చిరంజీవి కార్మిక నాయకుడు గడ్డపోల్ల యాదగిరి మరియు యూనియన్ నాయకులు పగడాలా వెంకటేష్, సాయి కుమార్, లక్ష్మి పవన్,సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## మేస్త్రి సంఘం తరపునుండి మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

**ఆమనగల్ ప్రతినిధి మార్చి 8 ప్రజా జ్యోతి** కడ్తాల్ మండల కేంద్రంలో బోవనీ రాములు ఈరోజు తెల్లవారుజామున చనిపోయిన వీషయం తెలుసుకున్న కడ్తాల్ మేస్త్రీ సంఘం అధ్యక్షులు సాకలీ నర్సింహా ఉపాధ్యక్షుడు గుర్రాల జంగయ్య వారు మేస్త్రీ సంఘం సభ్యులు అందరూ కలిసి 9.800 రుపాయలు బోవనీ రాములు కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మేస్త్రీ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నేత బండి రమేష్ పై విమర్శలా..

– కూకట్‌పల్లిలో బిల్డర్లను బెదిరించి కోట్లు గడించిన అరోరా..

– మీ అక్రమ నిర్మాణాలను వెలికితీస్తాం

– కోట్లను బయటికితీస్తాం..

– నియోజకవర్గం టిఆర్ఎస్ కోఆర్డినేటర్ రెడ్డి సతీష్ ఆరోరాకు బహిరంగ సవాల్ విసిరిన శేరి సతీష్ రెడ్డి



**కూకట్‌పల్లి, మార్చి 08 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ద్రోహి సతీష్ అరోరా.... ఉద్యమకారులను వేధించి ఎమ్మెల్యేని అడ్డం పెట్టుకొని కోట్లాది రూపాయలు సంపాదించలేదా అని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి సవాల్ విసిరారు. కూకట్ పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ కోఆర్డినేటర్ పేరుతో నియోజకవర్గంలోని కార్పొరేటర్లను డమ్మిగా చేసి అక్రమ నిర్మాణాలు ప్రోత్సహిస్తూ కోట్లాది రూపాయలు సంపాదించారని ఆరోపించారు. రెడ్డి సతీష్ అరోరా, కూకట్ పల్లి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన బండి రమేష్ పై విమర్శలు చేసే అంత ఆయ్యావా అని ప్రశ్నించారు. కూకట్ పల్లి జోనల్ పరిధిలో అధికారులను బెదిరించి వేలాది మంది బిల్డర్లు/ బిల్డింగ్ నిర్మాణదారుల వద్ద కోట్లాది రూపాయలు వసూలు చేసింది నిజం కాదని ప్రశ్నించారు. త్వరలోనే రెడ్డి సతీష్ అరోరా అధికారాన్ని అడ్డం పెట్టుకొని రక్తం తాగిన విధంగా అమాయకులను బెదిరించి పీల్చి పిప్పి చేశారని ఆరోపించారు. నీలో తెలంగాణ రక్తం ప్రవహిస్తే తెలంగాణ అమరవీరుల స్తూపం వద్దకు వచ్చి తెలంగాణ ఉద్యమకారులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే సతీష్ అరోరా నియోజకవర్గంలో చేసిన ఆగడాలు అక్రమాలపై చార్జీషీట్ విడుదల చేస్తామని, బాధ్యులైన అధికారులపై సైతం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతామని శేరి సతీష్ రెడ్డి ప్రకటించారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్



**కూకట్ పల్లి, మార్చి 07 (ప్రజా జ్యోతి) :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కూకట్పల్లి నియోజకవర్గం, కూకట్పల్లి లోని పాతశివాలయం, ఏ వి బి పురం, ముసాపేట, నియోజకవర్గంలోని వివిధ శివాలయాలలో శుక్రవారం ప్రత్యేక పూజలు, కుంకుమార్చన, అభిషేకం, అర్చనలు చేసిన కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరికి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రజలందరూ భోళాశంకరుడి దయవలన సుఖసంతోషాలతో ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శేరి సతీష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సుదర్శన్, మేకల రమేష్, ప్రవీణ్, పాల్గొన్నారు.

## చేవెళ్ల కాంగ్రెస పార్టీ ఎంపీ అభ్యర్థిగా పట్నం సునీత మహేందర్ రెడ్డి

**చేవెళ్ల మార్చి 08(ప్రజా జ్యోతి):** పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయబోయే ఎంపీ అభ్యర్థుల తొలి జాబితాను కాంగ్రెస్ ప్రకటించింది. అభ్యర్థుల ఎంపికపై తీవ్ర కసరత్తు చేసిన ఏఐసీసీ ఎట్టకేలకు శుక్రవారం క్యాండిడేట్ల ఫస్ట్ లిస్ట్‌ను రిలీజ్ చేసింది. దేశవ్యాప్తంగా 36 మందితో కాంగ్రెస్ తొలి జాబితాను విడుదల చేసింది. ఇందులో తెలంగాణ నుండి నాలుగు పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. జహీరాబాద్- సురేష్ షట్కర్, చేవెళ్ల – సునీత మహేందర్ రెడ్డి, నల్గొండ – కుందూరు రఘువీర్, మహబూబాబాద్ – బలరాం నాయక్ పేర్లను ఏఐసీసీ ప్రకటించింది.



## పత్రీజీ శక్తిస్థల్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి నా పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, కడ్తాల్ జెడ్పిటిసి దశరథ్ నాయక్







**ఆమనగల్ ప్రతినిధి మార్చి 8 ప్రజా జ్యోతి** మహాశివరాత్రి మరియు మహిళల దినోత్సవం సందర్భంగా కడ్తాల్ మండలంలోని మహేశ్వరం మహా ధ్యాన పిరమిడ్ లో పత్రీజీ శక్తి స్థల్ నిర్మాణ పనులను చైర్మన్ విజయభాస్కర్ రెడ్డితో కలిసి గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు, కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ధ్యానానికి మారుపేరు పత్రీజీ అని ఈరోజు ఆయన మన మధ్యన లేకపోవడం బాధాకరమని అన్నారు. కానీ ధ్యానం ఉన్నంతవరకు పత్రీజీ మనతోనే ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ ట్రస్టు సభ్యులు పత్రీజీ కూతురు పారిమిత సాంబశివరావు దామోదర్ రెడ్డి శ్రీరామ్ గోపాల్ చంద్రశేఖర్ రాంబాబు నీరజారెడ్డి లక్ష్మి మాధవి రమేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మార్మోగిన చేవెళ్ల శైవ క్షేత్రాలు

### – తెల్లవారు జాము నుంచే శివాలయాల్లో భక్తులు కిట కిటలు







**చేవెళ్ల మార్చి 08 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలంలోని ఆయా గ్రామాల్లోని శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. శివ రాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం తెల్ల వారుజాము నుంచే శివాలయాలు భక్తులతో కిటకి టలాడుతున్నాయి. మహాదేవునికి అర్చనలు, రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చేవెళ్ల మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన భక్తులు దర్శించుకున్నారు. అలాగే కొనగట్టు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. చేవెళ్లలోని శ్రీలక్ష్మీ వేంక టేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. చేవెళ్ల కొనగట్టులో కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి దేవాలయంలో భక్తులు బారులు దీరారు. సాయంత్రం శివ పార్వతుల కల్యాణ మహెూత్సవం కనులపండువగా జరిగింది. వెంకటేశ్వర దేవాలయం ముందు జాతరకు దుకాణాలు ఏర్పాటు చేసి స్వీట్లు, చిన్నపిల్లలు ఆడుకునేందుకు ఆట పరికరాలను ఏర్పాటు చేశారు.

## నేడు డాక్టర్ మేజర్ డి జయసుధకు 'మహిళా రత్న అవార్డు-2024'



**హైదరాబాద్, మార్చి 08 (ప్రజా జ్యోతి) :** ప్రముఖ సంఘ సేవకురాలు ఎన్సిసి ఆఫీసర్, కస్తూరిబా మహిళ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ మేజర్ డి.జయసుధను మహిళా రత్న పురస్కార్-2024కు ఎంపిక చేసినట్లు సౌత్ ఇండియా అడ్వకేట్స్ జేఏసీ అధ్యక్షులు సుధా నాగేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం సాయంత్రం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగే కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నందా ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించి అవార్డు ప్రదానం చేస్తారని తెలిపారు. అనంతరం జస్టిస్ నందాను శాలువా పూలమాల వె-ఎమొంటుతో సత్కరించనున్నట్లు తెలిపారు.

## గుండాల అంబా రామలింగేశ్వర స్వామినీ, కల్వకుర్తి పట్టణంలోని భీమేశ్వర ఆలయాన్ని మల్లప్ప గుట్ట జ్యోతిర్లింగాన్ని దర్శించుకున్న ఉప్పల వెంకటేష్





**(ప్రజా జ్యోతి మార్చ్ 08/తలకొండపల్లి)** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ శివాలయాలను దర్శించుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ,మొదటగా వెల్దండ మండలంలోని గుండాల గ్రామ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని ఆలయానికి వచ్చే భక్తులకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పదివేల మంచినీళ్ల బాటిల్స్ అందించడంతోపాటు భక్తులకు పండ్లను కూడా అందించడం జరిగింది . తర్వాత కల్వకుర్తి పట్టణంలోని శివాలయం రోడ్ లోని బీమా లింగేశ్వర స్వామిని దర్శించుకుని అక్కడ ఆలయానికి చుట్టూ ప్రహరీ రేకులను వేయిస్తానని ఆలయ కమిటీకి తెలియపరచడం జరిగింది.తర్వాత తలకొండపల్లి మండలంలోని గట్టిపల్లపల్లి, మల్లప్పగుట్ట జ్యోతిర్లింగాన్ని దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, భారత జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్ ,ఉప్పల మిత్ర మండలి పూరి రమేష్,బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు కిషోర్, ఉప్పల మిత్ర బృందం బుచ్చి బాబు,బిఆర్ఎస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, బిఆర్ఎస్వీ కల్వకుర్తి ఉపాధ్యక్షుడు నాగరాజు, బిఆర్ఎస్వి కార్యదర్శి అల్లుడు కృష్ణ వెల్దండ, కల్వకుర్తి, తలకొండపల్లి ఆలయాల అభివృద్ధి కమిటీ,ఆలయ కమిటీ బృందం తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ శివాలయంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణం

### – పాల్గొన్న కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్ దంపతులు, మాజీ వార్డ్ మెంబర్ పీర్లగూడెం మహేష్ గౌడ్ దంపతులు



**కొత్తూరు మార్చి 08 (ప్రజా జ్యోతి)** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గురువారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ చౌరస్తాలో శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కళ్యాణంలో పాల్గొన్న కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్ దంపతులు,మాజీ వార్డు మెంబర్ పీర్లగూడెం మహేష్ గౌడ్ దంపతులు పాల్గొని స్వామివారి కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పరమశివునికి అత్యంత ప్రీతికరమైన రోజు అతి పవిత్రమైన మహాశివరాత్రి రోజు అనేకమంది భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టి శివనామస్మరణంతో జాగరణ చేస్తారు. ఇలాంటి గొప్ప పర్వదినం రోజున శివపార్వతుల కళ్యాణం జరిపించడం అదృష్టంగా భావిస్తున్నామని వారు తెలిపారు అదే విధంగా పొరపాలికలోని శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని మనసారా వేడుకున్నామని కౌన్సిలర్ హేమ దేవేందర్ ముదిరాజ్ తెలిపారు.

### గట్టుపల్ పల్లి ఆలయ అభివృద్ధికి

## దోకూరి ప్రభాకర్ రెడ్డి తన వంతు సహకారం




**(ప్రజా జ్యోతి మార్చ్08/తలకొండపల్లి)** తలకొండపల్లి మండల పరిధి గట్టు ఇప్పలపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన శివ కళ్యాణం బ్రహ్మంగారి కళ్యాణ మహెూత్సవానికి ముఖ్య అతిథిగా తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకురి ప్రభాకర్ రెడ్డి,తలకొండపల్లి వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి వెంకటాపూర్ మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్ కళ్యాణ మహెూత్సవానికి రావడం జరిగింది. కళ్యాణానికి తలకొండ పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకురి ప్రభాకర్ రెడ్డి తనవంతుగా 25116 ఇవ్వడం జరిగింది. అదేవిధంగా గుడి ప్రాంగణం లో బోరు వేపిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తొండలపల్లి ప్రశాంత్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ మైసయ్య రేణు రెడ్డి మట్ట అంజయ్యా శ్యామల రాహుల్ ఏదుల శంకర్ శివ కుమార్ జిన్నుకుంట్ల రమేష్ జక్కుల మల్లయ్య చొప్పరి శీను దేశముని రాములు రామచంద్రి పవన్ గ్రామ పెద్దలు భాస్కర్ మల్లేష్ శ్రీను శ్రీధర్ రెడ్డి నక్క మోహన్ తదితరులు పాల్గొన్నారు

# దేవాలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దపీట

– ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

– భక్త జన సందోహం నడుమ మార్మోగిన శివనామ స్మరణ



**యాచారం, మార్చి 08 (ప్రజాజ్యోతి):** దేవాలయాల మరింత అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. శివునికి అత్యంత ప్రీతిపాత్రమైన మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా భక్త జన సందోహం నడుమ శివాలయాల్లో శివనామస్మరణ మార్మోగింది. మండల పరిధి నందివనపర్తిలో శుక్రవారం నందీశ్వర క్షేత్రంలో ఓంకారేశ్వర ఆలయంలో సిద్దేశ్వర ఆలయంలో నిర్వహించిన శివరాత్రి ఉత్సవాల్లో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో దొరల పాలన ప్రజలు కోరలేదని ప్రజల పరిపాలనను కోరారని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు స్పష్టమైన హామీ ఇచ్చిందని అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మానవ ఆధ్యాత్మిక దైనందిన వికాసానికి దోహదపడేవి దేవాలయాలని గ్రామంలో దేవాలయాల అభివృద్ధికి ఆదాయాన్ని సమకూర్చి దేవాలయాల వద్ద మరింత ఆధ్యాత్మికత సంతరించుకునేలా రాజకీయాలకు అతీతంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటిసి మహిపాల్, మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు మస్కు నర్సింహా, బియన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి, నాయకులు నెర్రే శ్రీశైలం, వైస్ అమృత సాగర్, మంకాల దాసు, వరికుప్పల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# కంఠమహేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి పూజలు

– పూజలు నిర్వహించిన గౌడ సంఘం నాయకులు



**ఇబ్రహీంపట్నం, మార్చి 08 (ప్రజాజ్యోతి):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం మంచాలలోని ఆరుట్లలో కంఠ మహేశ్వర స్వామి సురమాంబ దేవాలయంలో ఉన్న శివలింగానికి, కంఠమహేశ్వర స్వామికి గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ సంఘం నాయకులు, పెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివరాత్రి పర్వదినాన పరమేశ్వరుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని శివ నామస్మరణ చేసే ప్రజలకు భక్తులకు శివయ్య అనుగ్రహం కలగాలని పూజలు చేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు నరేందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు సుంకరి ప్రవీణ్ గౌడ్, మాదగోని జంగయ్య గౌడ్, సిద్ధగొని రమేష్ గౌడ్,.కొత్తపల్లి శేఖర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# సమాజ అభివృద్ధికి మార్గదర్శకులు మహిళలు

– ఎంపీపీ కొప్పు సుకన్య భాష

– వైద్య, పంచాయతీ మహిళా సిబ్బందికి సన్మానం



**యాచారం, మార్చి 8 (ప్రజాజ్యోతి):** మహిళలు అన్ని రంగాల్లో మరింత రాణించడం వల్లే మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఎంపీపీ కొప్పు సుకన్య భాష పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మహిళా వైద్య సిబ్బందిని గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందిని ఎంపీపీ శాలువాలతో సత్కరించి సన్మానించారు. ఎంపీపీ మాట్లాడుతూ.. కరోనా విపత్తు సమయంలో వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది సేవలను గుర్తు చేశారు. సమాజాభివృద్ధికి మహిళలే మార్గదర్శకులని సమాజంలో వారి పాత్ర గొప్పదన్నారు. సమాజాభివృద్ధిలో మహిళలదే కీలకపాత్ర అని మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా అంది వచ్చిన అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# నేడే దుర్గామాత జాతర ఉత్సవాలు

**శివంపేట ప్రజాజ్యోతి:** శివంపేట మండల కేంద్రంలో భవాని మాత జాతర ఉత్సవాలను ప్రతి సంవత్సరం మాదిరిగాలనే ఈ సంవత్సరం కూడా భారీ ఏర్పాట్లను చేసిన ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు,ఉదయం అమ్మవారికి అభిషేకం,కళ్యాణం,ఓడి బియ్యం,గావు గౌరంగం,బండ్లు బోనాలు,తొట్టెల ఊరేగింపు,ఫలహార బండి ఊరేగింపు కార్యక్రమాలు ఉంటాయని తెలిపిన ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు. గ్రామస్తుల పెద్ద సంఖ్యల హాజరై అమ్మవారిని దర్శించుకొని,తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయగలరన ఆలయ కమిటీ సభ్యులు కోరడం జరిగింది.




# కన్నుల పండువగా స్వామివార్ల కల్యాణ మహోత్సవం

– పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దంపతులు







**పాలకుర్తి, మార్చ్ 08 (ప్రజాజ్యోతి):–** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బ్రహ్మోత్సవాలలో భాగంగా పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శివపార్వతుల, లక్ష్మీ నరసింహ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు అందించి కళ్యాణ మహోత్సవం జరిపించారు. ఈ కార్యక్రమంలో ఈఓ భాగం లక్ష్మీ ప్రసన్న, పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి పాలకవర్గం ఉత్సవ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు,అర్చకులు ఆలయ సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి.

# పాలకుర్తి సోమన్న గోవిందా.. గోవిందా..

– హర హర శంభో శంకరా

– భక్తులతో మారుమోగిన పాలకుర్తి సోమన్న గుట్ట

– భక్తజన సంద్రం అయిన పాలకుర్తి జాతర



**పాలకుర్తి, మార్చి 08 (ప్రజాజ్యోతి):–** మహాశివరాత్రి సందర్భంగా పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం (పాలకుర్తి సోమన్న గుట్ట) లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు శుక్రవారం మూలవిరాట్ స్వామికి నిరంతర విశేష అభిషేకాలతో మొదలైంది. తెల్లవారుజామున 4:00 గంటలకు ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న దంపతులు స్వామివారికి పూజలు నిర్వహించారు. స్వామివారిని స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది పాలకుర్తి సోమన్న గోవిందా గోవిందా, హర హర మహాదేవ శంభో శంకర అని స్వామి వార్ల నామాలతో ప్రాంగణం అంతా మారుమోగింది. చిన్న పెద్ద ముసలి ముడత అనే తేడా లేకుండా భక్తులు ప్రాతకాలం నుండి దర్శనానికి భారులు తీరారు. సుదూర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ సిబ్బంది. తడకల పందిల్లు, చలవ పందిళ్లు వేసి క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. పోలీసు సిబ్బంది వారి సేవలను అందించారు. ఆర్టీసీ, గ్రామపంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు, రెవెన్యూ సిబ్బంది,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, విద్యుత్ శాఖ సిబ్బంది వారి సేవలు అందించారు.

# కాంగ్రెస్ పాలనలో రైతులకు కరెంటు, నీళ్ల కష్టాలు తప్పవు

– మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**చిన్న కోడూర్, మార్చి 8 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కరెంటు, నీళ్ల కష్టాలు తప్పవని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు .శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. సిద్దిపేట నియోజకవర్గ లో 1600 కుట్టుమిషన్లను పంపిణీ చేశామన్నారు. చిన్నకోడూరు మండలంలో అల్లిపూర్ మాచాపూర్ చిన్నకోడూర్ చంద్లపూర్ గ్రామాలకు 500 కుట్టుమిషన్లను పంపించేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో రైతులకు ఎలాంటి కష్టాలు ఉండేవి కావన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు కరెంటు కష్టాలు నీళ్ల కష్టాలు తప్పవన్నారు. కెసిఆర్ పాలనలో గ్రామాల్లో చూద్దామన్న బోరుబండ్లు కనబడేవి కావన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వర్క్ షాప్ లకు ఫుల్ గా పని తగిలింది అన్నారు. నాణ్యత లేకుండా కరెంటు ఇవ్వడంతో రైతుల మోటార్లు కాలిపోతున్నాయి అన్నారు. మహిళా సమస్యలపై అసెంబ్లీలో తన చాయచక్తుల పోరాడి వడ్డీ లేని రుణాలను మంజూరయ్యే విధంగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మాణిక్య రెడ్డి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు ఉమేష్ చంద్ర ,ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఇట్టబోయిన శ్రీనివాస్, గంగాపూర్ సొసైటీ చైర్మన్ ములకల కనకరాజు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు మహిళలు పాల్గొన్నారు.